**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ నిర్ణయము కొరకు ది.21-05-2026న గురువారం సాయంత్రం గం.04-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

***

1/7- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన డా.యన్.టి.ఆర్. పార్కింగ్ -కం- కమర్షియల్ కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్ నందలి షాపు నెం.67, 70, 77, 78, 80, 85, 86, 87 & 94ల లీజుకాలము 25 సంవత్సరములు పూర్తి అయినందున సదరు షాపులను ఖాళీ చేయవలసినదిగా ది.13-06-2025న నోటీసులు జారీ చేయగా, సదరు షాపుల లీజుదారులు గౌరవ హైకోర్టు నందు W.P.No.30451/2025 దావా వేసియున్నారు. సదరు దావాపై గౌరవ హైకోర్టు వారు W.A.No.135/2026, ది.16-02-2026న ఈ దిగువ తెలిపిన మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

"వేలం ప్రక్రియ కొనసాగించవచ్చును. అయితే successful బిడ్డర్ కు షాపు కేటాయింపు ఉత్తర్వులు జారీ చేయరాదు. కోర్టు తుది తీర్పు ఉత్తర్వులు వెలువడు వరకు వేచి ఉండవలెను."

పై తెలిపిన మధ్యంతర ఉత్తర్వుల ప్రకారము, షాపు నెం.70, 80, 86 & 87లను షెడ్యూల్ కులముల (ST) షాపు నెం.67, 77, 78, 85 & 94లను షెడ్యూల్ తెగల (ST) వారికి మరియు షాపు నెం.70, 80, 86 & 87లను షెడ్యూల్ కులముల (SC) వారికి లీజు పద్ధతిపై కేటాయించుటకు ది.10-04-2026న దినపత్రిక నందు టెండరు నోటీసును ప్రచురించడమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము, పై తెలిపిన షాపులకు సంబంధించిన లీజు వివరములను టెండరుదారులు టెండర్లు వేయుటకు వీలుగా ఈ-ఆక్షన్ పోర్టల్ నందు అప్ లోడ్ చేయడమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము, ది.28-04-2026న ఈ-కొనుగోలు (e-Konugolu Portal) ఆన్లైన్ పోర్టల్ ను తెరవగా, షాపు నెం.67 (ST)నకు ఇద్దరు (2) బిడ్డర్లు, షాపు నెం.77 (ST)నకు ముగ్గురు (3) బిడ్డర్లు, షాపు నెం.70 (SC)నకు ఇద్దరు (2) బిడ్డర్లు మరియు షాపు నెం.80 (SC)నకు ఇద్దరు (2) బిడ్డర్లు టెండర్లు దాఖలు చేయదమైనది. టెండరు నిబంధనల ప్రకారము ఆఫీసు వారు సూచించిన ట్రేడ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, GST డాక్యుమెంట్, షెడ్యూల్ కులముల ధృవ పత్రం మరియు బ్యాంకు ఎకౌంటు మొదటి పేజి మొదలైన పత్రములన బిడ్డర్లు సమర్పించియున్నందున, పై తెలిపిన బిడ్డర్లు ఈ-కొనుగోలు పోర్టల్ నందు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనుటకు అర్హత పొందియున్నారు. తదుపరి, సదరు ఈ-కొనుగోలు పోర్టల్ (e-Konugolu Portal) నందు 28-04-2026న జరిగిన టెండరు-కం-బహిరంగ వేలము నందు పాల్గొనిన సదరు బిడ్డర్ల వివరములు మరియు వారు కోట్ చేసిన వివరములను ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

**డా.యన్.టి.ఆర్. పార్కింగ్ -కం- కమర్షియల్ కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్ షాపులు:**

| వ నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | ఈ-టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | ఈ-ఆక్షన్ లో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| **షాపు నెం.67 (ST),** Tender ID:25790, **విస్తీర్ణము:212.66 చ.అడుగులు,** | | | | | | | |
| 1 | Banavath Sai Chand, S/o B.Durga Rao, Vijayawada. Cell No.9989696820. | 17,22,564/- | 21,00,000/- | **22,62,564/-** | 4,30,650-/ | 532/- | H1 Bidder |
| 2 | Palaparthi Chiranjeevi, S/o Laxmayya, Gollapudi. Cell No.9392073266. | 17,22,564/- | 20,00,000/- | 22,57,564/- | 4,30,650-/ | 532/- | H2 Bidder |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| షాపు నెం.70 (SC), Tender ID:25795, విస్తీర్ణము:212.66 చ.అడుగులు, | | | | | | | |
| 3 | Kandavalli Ratna Kumar,<br>S/o K.Aharon, VJA.<br>Cell No.9032268923. | 17,22,564/- | **22,60,000/-** | 21,22,564/- | 4,30,650-/ | 532/- | H1 Bidder |
| 4 | Puli Veera Babu,<br>S/o P.Venu, Movva.<br>Cell No.8688998161. | 17,22,564/- | 21,10,000/- | **21,17,564/-** | 4,30,650-/ | 532/- | H2 Bidder |
| షాపు నెం.77 (ST), Tender ID:25791, విస్తీర్ణము:212.66 చ.అడుగులు, | | | | | | | |
| 5 | Nenavath Ganesh Naik,<br>S/o N.Srinu Naik,<br>Guntur.<br>Cell No.8328366549 | 17,22,564/- | **24,00,000/-** | 19,17,564/- | 4,30,650-/ | 532/- | H1 Bidder |
| 6 | Lakshmi Tirupatamma Kuthadi,<br>W/o Nagaraju Rao,<br>VJA.<br>Cell No.9014070961. | 17,22,564/- | **22,90,000/-** | 19,22,564/- | 4,30,650-/ | 532/- | H2 Bidder |
| 7 | Medhur Subratho,<br>S/o Bankim,<br>Bommuluru, Nuzvid.<br>Cell No.8639898717 | 17,22,564/- | **20,00,000/-** | 19,07,564/- | 4,30,650-/ | 532/- | -- |
| షాపు నెం.80 (SC), Tender ID:25790, విస్తీర్ణము:212.66 చ.అడుగులు, | | | | | | | |
| 8 | Mohan Kumar Pullelukala,<br>S/o P.Sukraiah, VJA.<br>Cell No.9849332885. | 17,22,564/- | 23,00,000/- | **25,27,564/-** | 4,30,650-/ | 532/- | H1 Bidder |
| 9 | Chatragadda Anitha,<br>D/o Ch.Shobhan Babu,<br>VJA.<br>Cell No.9491506755 | 17,22,564/- | 22,00,000/- | **25,22,564/-** | 4,30,650-/ | 532/- | H2 Bidder |

పై తెలిపిన పట్టిక నందు, డా:యన్.టి.ఆర్. పార్కింగ్ –కం- కమర్షియల్ కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్ నందలి షాపు నెం.67 (ST)నకు ఈ-ఆక్షన్ నందు శ్రీ బాణావత్ సాయిచంద్, S/o బి.దుర్గారావు రూ.22,62,564/-లను, షాపు నెం.70 (SC)నకు ఈ-టెండరు నందు శ్రీ కందవల్లి రత్నకుమార్, S/o కె.ఆహారోన్ రూ.22,60,000/-లను, షాపు నెం.77 (ST)నకు ఈ-టెండరు నందు శ్రీ నేనావత్ గణేష్ నాయక్, S/o యన్. శ్రీను నాయక్ రూ.24,00,000/-లను మరియు షాపు నెం.80 (SC)నకు ఈ-ఆక్షన్ నందు శ్రీ మోహన్ కుమార్ పుల్లెలుకల, S/o పి.సుక్రయ్య రూ.25,27,564/-లను హెచ్చు గుడ్ విల్ మొత్తములను ఆఫర్ చేసి హెచ్చు టెండరుదారులుగా నిలిచియున్నందున, సదరు టెండరును ఆమోదించిన యెడల, ఈ క్రింది పట్టికలో తెలిపిన విధముగా విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లింపులు చేసిన తదుపరి సదరు షాపును స్వాధీనపరచబడును.

| వ. నం. | షాపు నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫర్ చేసిన గుడ్ విల్ రూ. | చెల్లించిన EMD రూ. | చెల్లించవలసిన గుడ్ విల్ రూ. | చెల్లించవలసిన GST (Col.No.4 X GST @ 18%) రూ. | చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్ (6 నెలల అద్దె) రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | 67 )ST( & (Tender ID:25790) | Banavath Sai Chand, S/o B.Durga Rao, Vijayawada. Cell No.9989696820. | 22,62,564/- | 4,30,650-/ | 18,31,914/- | 4,07,262/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 3,192/- (నెల అద్దె రూ.532X 6) |
| 2 | 70 )SC( & (Tender ID:25795) | Kandavalli Ratna Kumar, S/o K.Aharon, VJA. Cell No.9032268923. | 22,60,000/- | 4,30,650-/ | 18,29,350/- | 4,06,800/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 3,192/- (నెల అద్దె రూ.532X 6) |
| 3 | 77 )ST( & (Tender ID:25791) | Nenavath Ganesh Naik, S/o N.Srinu Naik, Guntur. Cell No.8328366549 | 24,00,000/- | 4,30,650-/ | 19,69,350/- | 4,32,000/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 3,192/- (నెల అద్దె రూ.532X 6) |
| 4 | 80 )SC( & (Tender ID:25796) | Mohan Kumar Pullelukala, S/o P.Sukraiah, VJA. Cell No.9849332885. | 25,27,564/- | 4,30,650-/ | 20,96,914/- | 4,54,962/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 3,192/- (నెల అద్దె రూ.532X 6) |

కావున, డా.యన్.టి.ఆర్. పార్కింగ్ –కం- కమర్షియల్ కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్ నందలి షాపు నెం.67 (ST)నకు హెచ్చు టెండరుదారుడైన శ్రీ బాణావత్ సాయిచంద్, S/o బి.దుర్గారావు వారికి, షాపు నెం.70 (SC)నకు హెచ్చు టెండరుదారుడైన శ్రీ కందవల్లి రత్నకుమార్, S/o కె.ఆహారోన్ వారికి, షాపు నెం.77 (ST)నకు హెచ్చు టెండరుదారుడైన శ్రీ నేనావత్ గణేష్ నాయక్, S/o యన్.శ్రీను నాయక్ వారికి మరియు షాపు నెం.80 (SC)నకు హెచ్చు టెండరుదారుడైన శ్రీ మోహన్ కుమార్ పుల్లెలుకల, S/o పి.సుక్రయ్య వారికి గౌరవ హైకోర్టు వారు W.P.No.30451/2025పై తుది తీర్పునకు లోబడి షాపులను లీజుకు కేటాయించబడునని మరియు పై పట్టికలో తెలియజేసిన విధముగా చెల్లింపు చేసిన తదుపరి, సదరు షాపుకు నెలసరి అద్దె + అమలులో వున్న GST రేట్లతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు షాపులను లీజుకు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(N3-103111/2025 – E.No.98016)

2/8- నగరపాలక సంస్థ విజయవాడ, సర్కిల్-II పరిధి నందు సత్యనారాయణపురంలో గల అసెస్మెంట్ నెంబర్:1073230250 గల ఆస్తి S.VENKATA RAMANA పేరుతో కలదనియు సదరు ఆస్తికి ఖాళీ స్థలము పన్నుచెల్లింపు నుండి మినహాయింపు కోరుతూ శ్రీమతి యస్.అన్నపూర్ణ గారు ఒక వినతిపత్రాన్ని సమర్పించినారు మరియు సదరు వినతిపత్రము నందు సదరు ఆస్తి ఎస్.వి. సుబ్రహ్మణ్య శాస్త్రి గారికి చెందినదని, ఆయన తన జీవితకాలంలో మెస్సర్స్.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సిమెంట్ కాంక్రీట్ వర్క్స్ అనే పేరుతో వ్యాపారం చేశారని, తదనంతరం, సదరు ఆస్తిని పెట్రోల్ రిటైల్ అవుట్‌లెట్ కోసం హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌కు లీజుకు ఇవ్వగా, దానిని ప్రొ. సుమనం కళ్యాణ శరవణ గారు నిర్వహించుచున్నారని మరియు సదరు పెట్రోల్ అవుట్‌లెట్‌లో 244.69 చ.మీ. విస్తీర్ణంలో నిర్మాణం జరిగినదని, మిగిలిన స్థలమును పెట్రోల్ డ్రైవ్‌వే కోసం మరియు చమురు నిల్వ ట్యాంకులు మరియు కార్యాలయ ప్రయోజనం కోసం ఉపయోగిస్తున్నారని, కావున సదరు ఆస్తికి విధించబడిన ఖాళీ స్థలము పన్నును ఉపసంహరించుకోవాలని అభ్యర్థించినారు.

అందుపై ఆఫీసు రికార్డులను పరిశీలించగా, సదరు ఆస్తికి ఇంటి పన్ను Asst.No. 1073051227 అర్థ సం., మునకు రూ.2510/- లుగా కలదు మరియు సదరు ఆస్తికి 2014-2015/1 అర్థ సంవత్సరం నుండి ఖాళీ స్థల పన్ను (appurtenant land) గా Asst.No. 1073230250 నకు, 416.00చ.గ.లుగా విధించటమైనది. అర్జీదారుని రిజిష్టర్ దస్తావేజుల ప్రకారము 830.55 చ.గ లుగా కలదు. తదుపరి, సదరు పూర్తి విస్తీర్ణము నందు అర్జీదారు పెట్రోల్ బంకు నిర్మాణము గావించియున్నారు. ప్రస్తుతము సదరు ఆస్తిని గ్రౌండ్ నందు పరిశీలించగా, సదరు ఆస్తి పెట్రోల్ బంకుగా వినియోగించుచున్నట్లుగా తెలియచున్నది మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఖాళీ స్థలము పన్ను బకాయిలు ఈ క్రింది విధముగా కలవు.

**Table – I (2014-2015/1 to 2019-2020/2)**

| Period | Demand Rs. | Late penalty Rs. | Total amount due Rs. |
|---|---|---|---|
| 2014-2015-1 | 18664 | 36927 | 55591 |
| 2014-2015-2 | 18664 | 36927 | 55591 |
| 2015-2016-1 | 18664 | 36927 | 55591 |
| 2015-2016-2 | 18664 | 36927 | 55591 |
| 2016-2017-1 | 18664 | 36927 | 55591 |
| 2016-2017-2 | 18664 | 36927 | 55591 |
| 2017-2018-1 | 18664 | 36927 | 55591 |
| 2017-2018-2 | 18664 | 36927 | 55591 |
| 2018-2019-1 | 18664 | 34689 | 53353 |
| 2018-2019-2 | 18664 | 32451 | 51115 |
| 2019-2020-1 | 18664 | 30213 | 48877 |
| 2019-2020-2 | 18664 | 27975 | 46639 |
| **Total:** | **223968** | **420744** | **644712** |

**Table – II (2020-2021/1 to 2026-2027/2)**

| Period | Demand Rs. | Late penalty Rs. | Total amount due Rs. |
|---|---|---|---|
| 2020-2021-1 | 18664 | 25364 | 44028 |
| 2020-2021-2 | 18664 | 23499 | 42163 |
| 2021-2022-1 | 18664 | 21261 | 39925 |
| 2021-2022-2 | 18664 | 19023 | 37687 |
| 2022-2023-1 | 18664 | 16785 | 35449 |
| 2022-2023-2 | 18664 | 14547 | 33211 |
| 2023-2024-1 | 18664 | 12309 | 30973 |
| 2023-2024-2 | 18664 | 10071 | 2735 |

| | | | |
|---|---|---|---|
| 2024-2025-1 | 18664 | 7833 | 26497 |
| 2024-2025-2 | 18664 | 5595 | 24259 |
| 2025-2026-1 | 18664 | 3357 | 22021 |
| 2025-2026-2 | 18664 | 1119 | 19783 |
| 2026-2027-1 | 18664 | 0 | 18664 |
| 2026-2027-2 | 18664 | 0 | 18664 |
| **Total:** | **261296** | **160763** | **422059** |

కావున పై ఉదహరించిన విధముగా సదరు ఆస్థి నందు పెట్రోల్ బంకు నిర్మాణము చేయబడినందున VLT అసెస్‌మెంట్ నెం.1073230250 పై 01-04-2020 నుండి 31-03-2027 మధ్య కాలానికి సంబంధించిన ఖాళీ స్థలము పన్ను బకాయిలను రూ.4,22,059/- రద్దు చేయడానికి (write-off) మరియు 2014-15 నుండి 2019-20 వరకు గల VLT బకాయిలను చెల్లించిన మీదట, ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పొరేషన్ యాక్ట్-1955, సెక్షన్-281 ప్రకారం సదరు VLT అసెస్‌మెంట్‌ను పూర్తిగా రద్దు చేయుటకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచబడిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.A9-117471/2024)

3/9- నగరపాలక సంస్థ విజయవాడ, సర్కిల్-II పరిధి నందు గాంధీ నగర్ లో గల డోర్ నెంబర్.21-8 నందు అసెస్మెంట్ నెంబర్: 1073054586 గల ఆస్థి PRESIDENT,A.C.OF ARTS పేరుతో కలదనియు సదరు ఆస్థికి ఆస్థి పన్నుచెల్లింపు నుండి మినహాయింపు కోరుతూ విజయవాడ, ముత్యాలంపాడులోని ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ కార్యదర్శి ఒక వినతిపత్రాన్ని సమర్పించినారు మరియు సదరు వినతిపత్రము నందు ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ గత 64 సంవత్సరాలుగా ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా కళారంగంలో సేవ చేస్తున్న ఒక సేవా దృక్పథం గల స్వచ్ఛంద సంస్థ అని, సదరు అకాడమీ 1987వ సంవత్సరంలో సాధారణ ప్రజలు, హైదరాబాద్‌లోని ఏ.పి. లలితకళా అకాడమీ ఇచ్చిన విరాళాలతో మరియు జిల్లా అధికారుల సహకారంతో నిర్మించినారు అని మరియు లలితకళా ఆర్ట్ గ్యాలరీని నడుపుతూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది అని మరియు సదరు అకాడమీ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి చే నడుపుతున్న బాలభవన్ కూడా తన కార్యకలాపాలను (పిల్లలకు నృత్యం, గాత్రం, వీణ, మృదంగం మొదలైనవి ఉచితంగా నేర్పించడం) నిర్వహిస్తోంది అని , దీనికి జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారుఅని మరియు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 202(బి) ప్రకారం ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ భవనానికి ఇంటి పన్ను చెల్లింపు నుండి మినహాయింపు ఇవ్వడానికి గతములో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి G.O.R.T. No. 875 dt: 4-6-1982 తేదన విజయవాడ మున్సిపల్ కమిషనర్ కు అధికారం ఇస్తూ ఉత్తర్వులను జారీచేసి యున్నారని, సదరు ఉత్తర్వులను అనుసరించి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వసరు ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ భవనానికి 1955 హెచ్‌ఎంసి చట్టంలోని సెక్షన్ 202 (బి) ప్రకారము సాధారణ పన్ను మినహాయింపు ఇచ్చుచూ ది: 30/06/1990న ఉత్తర్వులను జారీచేసి యున్నారని, కావున సదరు ఆస్తికి సంబంధించిన పన్ను బకాయిలపై వడ్డీని మాఫీ చేయవలసిందిగా మరియు 2023-2024/1 నుండి సాధారణ పన్ను మినహాయింపు మంజూరు చేయవలసిందిగా కోరినారు.

విజయవాడ, ముత్యాలంపాడులోని ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ కు సంబంధించిన అసెస్మెంట్ నెంబర్:1073054586గల ఆస్థి, యొక్క వినియోగములను పరిశీలించగా, సదరు సంస్థ సేవా స్ఫూర్తితో, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సేవా దృక్పథంతో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థగా పని చేయుచున్నందున, సదరు ఆస్తి కి హెచ్‌ఎంసి చట్టం-1955లోని సెక్షన్ 202 (బి) ప్రకారం మరియు G.O.Ms.No.198, dt.24/11/2020నందు పేరా నెం.14 (1)(i)ప్రకారము ఆస్తి పన్ను నందు సాధారణ పన్ను మినహాయింపు ఇవ్వవచ్చును మరియు సదరు ఆస్తి పన్నుయొక్క సాధారణ పన్ను వివరాలు మరియు సదరు అస్థి పన్ను పై గల అపరాధరుసుము వివరములు ఈ క్రింది విధముగా కలవు.

**Table – I**

| Period | Demand | | Collection | | Balance | |
|---|---|---|---|---|---|---|
| | Tax | Penalty | Tax | Penalty | Tax | Penalty |
| 2023-2024-1 | 9,497 | 6,270 | 0 | 0 | 9,497 | 6,270 |
| 2023-2024-2 | 9,497 | 5,130 | 0 | 0 | 9,497 | 5,130 |
| 2024-2025-1 | 10,922 | 4,578 | 0 | 0 | 10,922 | 4,578 |
| 2024-2025-2 | 10,922 | 3,270 | 0 | 0 | 10,922 | 3,270 |
| 2025-2026-1 | 12,560 | 2,259 | 0 | 0 | 12,560 | 2,259 |
| 2025-2026-2 | 12,560 | 753 | 0 | 0 | 12,560 | 753 |
| 2026-2027-1 | 14,444 | 0 | 0 | 0 | 14,444 | 0 |
| 2026-2027-2 | 14,444 | 0 | 0 | 0 | 14,444 | 0 |
| **TOTAL** | **94,846** | **22,260** | **0** | **0** | **94,846** | **22,260** |

**Table – II**

| Components | 2023-2024/1 | 2023-2024/2 | 2024-2025/1 | 2024-2025/2 | 2025-2026/1 | 2025-2026/2 | 2026 -2027/1 | 2026 -2027/2 |
|---|---|---|---|---|---|---|---|---|
| General Tax | 4396 | 4396 | 5056 | 5056 | 5815 | 5815 | 6687 | 6687 |
| Scavenging Tax | 1466 | 1466 | 1686 | 1686 | 1938 | 1938 | 2229 | 2229 |
| Drinage Tax | 1759 | 1759 | 2023 | 2023 | 2326 | 2326 | 2675 | 2675 |
| Lighting Tax | 879 | 879 | 1011 | 1011 | 1163 | 1163 | 1337 | 1337 |
| Water Tax | 293 | 293 | 337 | 337 | 388 | 388 | 446 | 446 |
| Library Cess | 704 | 704 | 809 | 809 | 930 | 930 | 1070 | 1070 |
| **Half yearly tax** | **9497** | **9497** | **10922** | **10922** | **12560** | **12560** | **14444** | **14444** |
| **Less(-) G.T Exemption on total half year tax** | 4396 | 4396 | 5056 | 5056 | 5815 | 5815 | 6687 | 6687 |
| **Tax Payable** | **5101** | **5101** | **5866** | **5866** | **6745** | **6745** | **7757** | **7757** |

కావున పై ఉదహరించిన విధముగా ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ సంబంధించిన అసెస్మెంట్ నెంబర్ 1073270538గల ఆస్థికి 2023-2024/1 నుండి 2026 -2027/2 వరకు మరియు భవిష్యత్తులో చెల్లించు ఆస్తి పన్ను పై, హెచ్ఎంసి చట్టం-1955లోని సెక్షన్ 202 (బి) ప్రకారం మరియు G.O.Ms.No.198, dt.24/11/2020 నందు పేరా నెం.14(1) (i) ననుసరించి ఆస్తి పన్ను నందు సాధారణ పన్ను నుండి మినహాయింపు ఇచ్చుటకు మరియు ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పొరేషన్ యాక్ట్-1955, సెక్షన్-281 ప్రకారం కమీషనర్ గారు, తమ అభిప్రాయములో వసూలుకు సాధ్యము కాని పన్ను పై గల అపరాధ రుసుము రూ.22,260/- రద్దు పరచుటకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచబడిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.A.C-II-A8-104575/2025)

4/10- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 (తూర్పు నియోజక వర్గం) పరిధిలో గల అసెస్మెంట్ నెంబరు 1073124718 కు 01-04-2020 నుండి 31-03-2026 వరకు గల పన్ను బకాయిల మొత్తము రూ.8,24,555/- లను సదరు ఆస్తి యజమాని వై. జగదీష్ చంద్ర చౌదరి గారు ది: 23-08-2025న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెక్కు నెంబరు 007359 ది: 23-08-2025 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ వారి క్యాష్ కౌంటర్ నందు చెల్లించి రశీదు పొందియున్నారు.

కాగా సదరు చెక్కు బౌన్స్ అయినదని RC. B8-100222/18 ది: 13-10-2025 ప్రకారము గల యు. ఓ. నోటు ద్వారా అకౌంట్స్ ఆఫీసరు వారు తెలియజేసియున్నారు. అందుపై వారి అసెస్మెంట్ నెంబరుకు ERP Module నందు పై తెలిపిన రశీదును రద్దుపరచి చెక్ బౌన్స్ ఛార్జీలు Generate చేయడం జరిగినది.

కాగా సదరు చెక్కు ది: 03-09-2025 న విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఖాతాకు జమ కాబడినందున ERP Module నందు రీ-పోస్టింగ్ చేసుకోవలసిందిగా Rc. B3-100222/18, ది:10-11-2025 ప్రకారము గల యు.ఓ. నోటు ద్వారా అకౌంట్స్ ఆఫీసరు వారు తెలియసియున్నారు.

ఆ ప్రకారము ERP Module నందు ది: 10-11-2025 న రీ-సబ్మిట్ చేయడం జరిగింది.

సదరు అసెస్మెంట్ కు సంబంధించిన 01-04-2020 నుండి 31-03-2026 వరకు గల పూర్తి బకాయిలు 23-08-2025 న చెల్లించినప్పటికీ చెక్కు బౌన్స్ విషయమై సందిగ్ధత వలన అదనముగా చెక్ బౌన్స్ ఛార్జీలు మరియు పెనాల్టీ మొత్తము రూ.11,256/-, 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు బకాయి ఉన్నట్లుగా ERP Module నందు కనబడుచున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు G.O.Ms.No.58, Dt.16-03-2026 వసూళ్లు మెరుగుపరచుటకు ఈ క్రింది విధముగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు:

1. పేరుకుపోయిన వడ్డీ నందు 50% మాత్రమే మాఫీ చేయబడుతుంది.
2. ఈ ప్రయోజనము 100% అసలు మరియు మిగతా 50% వడ్డీ ఒకే మొత్తముగా చెల్లించినప్పుడు మాత్రమే అందుబాటులోకి వస్తుంది.
3. ఈ స్కీము 31-03-2026 వరకు వర్తిస్తుంది మరియు తదుపరి కొనసాగించబడదు.
4. ముందుగా చెల్లించిన వడ్డీ refund ఇవ్వబడదు. ప్రస్తుతము అమలులో ఉన్న పద్ధతి ప్రకారం అది రాబోయే డిమాండ్లకు సర్దుబాటు చేయబడును.

అసెస్మెంట్ నెం.1073124718 నకు చెక్కు నెం.007359 ది.23-08-2025 ద్వారా చెల్లించిన మొత్తము రూ.8,24,555/- నందు రూ.2,75,517/- వడ్డీ నిమిత్తం చెల్లించినారు. పై ఉదహరించిన G.O నందు para 2(iv) ప్రకారము చెల్లించిన వడ్డీలో 50% అనగా రూ.1,37,759/- లు 2025-2026 తదుపరి ఆర్థిక సంవత్సరముల యొక్క డిమాండ్ కు సర్దుబాటు చేయవలెను. కానీ పైన పేర్కొన్న చెక్కు బౌన్స్ సందిగ్ధత వలన అదనముగా రూ. 11,256/-లు బకాయి ఉన్నట్లుగా ERP module నందు ఉన్నందున సదరు సర్దుబాటు జరగలేదు.

కావున పైన పేర్కొన్న విధముగా అదనపు మొత్తము అయిన రూ.11,256/- ను section 281, APMC Act, 1955 క్రింద write-off చేయుటకు మరియు G.O. Ms.No.58 Dt. 16-03-2026 ప్రకారము చెల్లించిన పూర్తి వడ్డీలో 50% అనగా రూ.1,37,759/- లు అసెస్మెంట్ నెం. 1073124718 యొక్క డిమాండ్ కు సర్దుబాటు చేయుటకు స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(RC.A12-104207/2026 E.No.124830)

సెక్రటరీ, 2/5/26
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్ NTR ,జిల్లా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, : కమీషనరు గారి టేబుల్ నకు.
,, : నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె. వసంతలక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా వారికి.

**ఆర్ సి. ఎమ్3-108634/2021, తేది: 21-05-2026**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.21-05-2026 సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంట్ లకు.

" : కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.21-05-2026న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1 / 7 | ఆమోదించడమైనది. |
| 2 / 8 | ఆమోదించడమైనది. |
| 3 / 9 | ఆమోదించడమైనది. |
| 4 / 10 | ఆమోదించడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.